# పర్యావరణ పరిరక్షణలో సంతోష్ రాజ్ కృషి ప్రసనీయం

- ఎనిమిది అడుగుల మట్టి విగ్రహం తయారు చేయడం హర్షించదగ్గ విషయం
- ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకుడు మొక్కల రాజశేఖర్



కొత్తగూడెం, సెప్టెంబరు11(కెరటం ప్రతినిధి)
భద్రాద్రి కొత్తగూడెంలో ఎనిమిది అడుగుల మట్టి గణపతిని నిర్మించిన శిల్పి బ్రహ్మశ్రీ కందుకూరి సంతోష్ రాజ్ అభినందమీయుడని, పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషి ప్రశంసనీయ అని ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపకుడు మొక్కల రాజశేఖర్ అన్నారు. కొత్తగూడెం పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ కందుకూరి శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి కుమారుడు, మల్టిమీడియా గ్రాద్యుయేట్ బ్రహ్మశ్రీ కందుకూరి సంతోష్ రాజ్ మట్టితో నిర్మించిన దాదాపు 8 అడుగుల ఎత్తు గల మట్టి గణపతి ప్రతినిత్యం ఉదయం మరియు సాయంత్రం భక్తుల పూజలు అందుకుంటుంది. పర్యావరణ హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతి ల వలన ఎంతో హాని ఉన్నదని మొక్కల రాజశేఖర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకొని ఎంతో శ్రమతో, భక్తిశ్రద్ధలతో ఎనిమిది అడుగుల మట్టి గణపతి వారిని కేవలం మూడు రోజులలో నిర్మించిన బ్రహ్మశ్రీ కందుకూరి సంతోష్ రాజు కు మొక్కల రాజశేఖర్ పచ్చని మారేడు మొక్కను అందించి, అభినందించారు. విగ్రహాన్ని దర్శించుకున్న భక్తులు, ప్రముఖులు బ్రహ్మశ్రీ కందుకూరి సంతోష్ రాజును అభినందిస్తూ ప్రతి ఒక్కరు సంతోష్ రాజు గారిని స్ఫూర్తిగా తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని నిర్మించి పూజించడం అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మల్టీమీడియా గ్రాద్యుయేట్ అయిన సంతోష్ రాజ్ పలు సినిమాలకు గ్రాఫిక్స్ వర్క్ కూడా చేయడం గమనించదగ్గ విషయం.

# అదనపు కట్న వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష :

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబరు11(కెరటం ప్రతినిధి)**

అదనపు కట్నం వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... కొత్తగూడెం టౌన్ లక్ష్మీదేవి పల్లి మండల రేగళ్ల పెద్ద తండా కు చెందిన విజయేను తన తల్లిదండ్రులు అదే గ్రామానికి చెందిన భూక్య బాలిక ఇచ్చి వివాహం జరిపించినారు వారికి ఇద్దరు పిల్లలు కలిగినారు. 2012 అక్టోబర్ 31న తన భర్త ముక్య బాలు తల్లిదండ్రులు తన బంధువులు ఒక లక్ష రూపాయలు అదొక అదనపు కట్నం తెమ్మని వేదించగలరు తన భర్త లేక వాత విజయ అనే ఆమెను కొంతకాలం నుండి అక్రమ సంబంధం ఏర్పరచుకొని రెండవ వివాహం చేసుకుంటానని బెదిరించేవాడని, అప్పటి కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై డి రామ లక్ష్మణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అంతరం అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశాడు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులు విచారణ అనంతరము భూక్య బాలు పై నేరం రుజువు కాగా కోర్టు,ఆరు నెలల జైలు శిక్ష, 1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏన్.లావణ్య నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎస్ కే ఘని( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పిసి పరసా రామకృష్ణ లు సహకరించారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో నయా

# దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి

- సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- నాయకులగూడెం రావి నారాయణ రెడ్డి స్తూపం వద్ద ఘనంగా 76వ తెలంగాణ విలీన దినోత్సవం



కొత్తగూడెం, సెప్టెంబరు11(కెరటం ప్రతినిధి)
నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76వ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణ రెడ్డి స్తూపం వద్ద వారోత్సవాలని అయన ప్రారంభించారు. తొలుత ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాలులఒర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో అయ మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లింలను ఊచకోత కోశారని తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని, సెప్టెంబర్ 11 సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లు, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాబోధన నిషేదం, వెట్టి చాకిరి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంటున్నాయని అన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ అమరుడు కోమారి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా చెల్లించాలని టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సీఎంకు పోస్ట్ కార్డ్



కొత్తగూడెం, సెప్టెంబరు11(కెరటం ప్రతినిధి)
రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ సెక్రెటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు వరకు కూడా లాభాలు ఎంత వచ్చినవి అని ప్రకటన చేయలేదు ప్రకటన చేసి 35శాతం కార్మికులకు వెంటనే చెల్లించాలని టీబిజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల ద్వారా పోస్టల్ కార్డుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించాలి అని మాట్లాడం జరి2గింది. కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కి సెంట్రల్ కమిటీ మెంబర్స్ వసికర్ల కిరణ్, కాగితపు విజయకుమార్, మీసాల మురళి, పిట్ సెక్రటరీలు తిరుపతి, ఆంజనేయులు, సూరజ్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

కొత్తగూడెం, సెప్టెంబరు11(కెరటం ప్రతినిధి)
అన్నం పరబ్రహ్మ స్వరూపం అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని 26వార్డు హనుమాన్ బస్తిలో జరుగుతున్న గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 31 వార్డు రైటర్ బస్తి వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా ఐఎన్టీయుసి ఏరియా సెక్రటరీ ఎంఏ రజాక్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయర పకాష్, బొబ్బల వెంకట్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మతిన్ తదితరులు, విగ్రహ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



# సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కె. వి. రంగా కిరణ్**



కొత్తగూడెం సెప్టెంబర్ 11( కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం క్లబ్లో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె. వి. రంగా కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు... హాజరైనారు. కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుండి భారీ బైక్ ర్యాలీతో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జై తెలంగాణ జై భారత్ నినాదాలతో కొత్తగూడెం క్లబ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. సభ్యత నమోదు కార్యక్రమంలో జిల్లాను అగ్రభాగాల నెలపాలని తెలిపారు.

## టీజీఎస్ డబ్ల్యు ఆర్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్...



కొత్తగూడెం, సెప్టెంబరు11(కెరటం ప్రతినిధి)

పాల్వంచ మండలంలోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం సందర్శించారు. తరగతి గదులను, వంటగది, స్నానాల గదులు, డార్మెటరీ గ్రౌండ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆవరణలో మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సిబ్బందిని పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తామని, తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి, ప్రిన్సిపల్ మైథిలి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విన్సెంట్, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో పాల్గొన్న బానోత్ విజయలక్ష్మి

కొత్తగూడెం, సెప్టెంబరు 11 (కెరటం ప్రతినిధి) బీజేపీ సభ్యత్వ నమోదు కోసం కొత్తగూడెం క్లబ్ లో బుధవారం జరిగిన సమావేశానికి మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో జిల్లా బీజేపీ అధ్యక్షులు కే వి రంగా కిరణ్, ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మీ , ఓటర్ నమోదు జిల్లా ప్రబారి శ్రీ వర్ధన్ రెడ్డి, సహ ప్రబారి రాజేష్, జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్, తాటిపాము ఐలయ్య, ముసలయ్య, బైరినిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగ చార్యులు, ముసుకు శ్రీనివాసరెడ్డి, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు సభ్యత్వ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# గూడెంలో కమల వికాసం









- **పార్టీ పటిష్ఠతకు జిల్లా అధ్యక్షుడి సేవలు అభినందనీయం**
- **8800002024కు మిస్డ్ కాల్ ఇవ్వండి.. బిజెపి సభ్యత్వం పొందండి**
- **సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రభాగాన నిలపాలి**
- **మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 11(కెరటం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు... హాజరైనారు కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుండి భారీ బైక్ ర్యాలీతో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించి జై తెలంగాణ జై భారత్ నినాదాలతో కొత్తగూడెం క్లబ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు అభివందనాలు తెలియజేశారు. ఎంపీ ఎలక్షన్లలో ఖమ్మం జిల్లాకే 1,18,000 ఓట్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాద్రి జిల్లాలో కమల వికాసానికి తోడ్పడు తున్న జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా హైడ్రా అనే భూతం చూపి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేసింది హైడ్రా అనేది మంచిదే అయినా ప్రకృతిని ప్రకృతి వనరులని కాపాడడం ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూనే అనుమతులు ఇచ్చిన అధికారులకు అప్పుడు ప్రభుత్వంలో ఉన్నవారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు కొత్త గూడెం నుండి కొవ్వూరు లైన్ ఏర్పాటు చేయడానికి వెంటనే సౌత్ సెంట్రల్ జిఎం తో మాట్లాడి ఈ ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకుని ఈ సర్వే కార్యక్రమం ఎక్కడి వరకు వచ్చిందని వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని గురించి అప్డేట్ తీసుకొని మీ జిల్లా అధ్యక్షుడికి తెలియజేస్తానని వివరించారు. భద్రాద్రి జిల్లా అంటేనే చైతన్యం ఉన్న జిల్లా అని తప్పకుండా కొత్తగూడెం నియోజకవర్గంలోని 27 వేల ఓట్లు ఇచ్చిన మీకు ప్రతి బూత్ కి 200 సభ్యత్వం చేసి అగ్ర భాగాన నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు అందరూ కొత్త పాత ని తేడా లేకుండా ముందుకు సాగి ఈ జిల్లాని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అగ్ర స్థానంలో నిలబెడతారని, ఆ విధంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రంగా కిరణ్ మాట్లాడుతూ ఈ జిల్లా లో భారతీయ జనతా పార్టీ అధికారం లేకపోయినా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి సమస్యలు వచ్చినా కార్యకర్తలు అందరిని కాపాడుకుంటానని, జిల్లా లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని, దానికి కార్యకర్తలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఓటర్ నమోదు జిల్లా ప్రబారి శ్రీ వర్ధన్ రెడ్డి, సహ ప్రబారి రాజేష్, జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్, తాటిపాము ఐలయ్య, ముసలయ్య, బైరినిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగ చార్యులు, ముసుకు శ్రీనివాసరెడ్డి, బానోత్ విజయలక్ష్మి, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్, రాష్ట్ర జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు సభ్యత్వ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

